విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ముందు చాయ్ నూడుల్స్ దుకాణం..లోపల మద్యం బెల్ట్ షాప్

- నివ్వెర పోయిన స్థానికులు- మద్యం బెల్టుషాప్ పై దాడి
- పోలీసులకు పట్టించిన వైనం- నెల్లూరు శివగిరి కాలనీలో సంఘటన

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరంలో ఇళ్ళ మధ్యనే మద్యం బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. సెబ్ అధికారులు మద్యం బెల్ట్ దుకాణాల నిర్వాహకుల తీస్తామంటూ పేపర్ పులులు మాదిరిగా ప్రకటనలు గుప్పిస్తుంటారు. ఆ హెచ్చరికలు ఉత్తుత్తి హెచ్చరికలేనని నెల్లూరు నగరం శివగిరి కాలనీ లో బెల్ట్ షాపుపై స్థానికులు దాడి సంఘటన రుజువు చేస్తోంది. నగరంలోని శివగిరి కాలనీ ప్రారంభంలో టీ దుకాణం, నూడుల్స్ దుకాణం ఉన్నాయి. అయితే లోపల తాగుబోతులు దర్జాగా కూర్చుని తాగేందుకు మినీ బార్ సెట్టింగ్ ఉంది. మందు బాబులు లోపలికి రావడం పోవడం, తాగుబోతుల జాతర గమనించిన స్థానికులకు టీ దుకాణం పై అనుమానం వచ్చింది. దీంతో ఆ ప్రాంత మహిళలు, యువకులు టీ దుకాణాన్ని పరిశీలించగా మినీ బార్ సెట్టింగ్ చూసి ఆశ్చర్యపోవడం వారి వంతు అయింది. లోపల ఏమీ లేదంటూ టీ దుకాణం నిర్వాహకుడు తొలుత బుకాయించాడు. ఈ మినీ బార్ సెట్టింగ్ , మూడు డబ్బుల్లో వేసి ఉన్న మద్యం సీసాల సంగతి ఏమిటని స్థానికుల నిలదీయడంతో బెల్ట్ షాప్ నిర్వాహకుడు, టీ స్టాల్ యజమాని నీళ్ళు నిమిరాడు. స్థానికులు టీ దుకాణం యజమానిని నిలదీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు బెల్ట్ షాప్ యజమానిని అదుపులోకి తీసుకున్నారు.

ఫుట్ పాత్ లు లేని నెల్లూరు నగరం

-నడిరోడ్ల పైనే పార్కింగ్ లు -పాదచారుల ఇక్కట్లు-పట్టించుకోని పాలకులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: శరవేగంగా నెల్లూరు నగరం అభివృద్ధి చెందుతున్నప్పటికీ నగర వ్యాప్తంగా ఫుట్ పాత్ లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల పైన నడవాలంటే పాదచారులు హడలిపోతున్నారు. గతంలో నగర అభివృద్ధి పనుల పేరుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, తాగునీటి పైప్ లైన్ ఏర్పా ట్లు, వివిధ పనుల కోసం తవ్వకాలను విస్తృతంగా చేప ట్టారు. ఆయా పనుల కోసం తవ్విన గోతులు, తాత్కాలికంగా పలు ప్రాంతాలలో పూడ్చారు. పలు ప్రాంతాలలో రోడ్డు నిర్మాణా లు చేపట్టిన విషయం తెలిసిందే. వివిధ ప్రాంతాలలో రోడ్లు గుంతల మయంగా తయారయ్యాయి. నగరాన్ని సుందరంగా తయారు చేస్తామని పలు బహిరంగ సభల్లో నాయకులు వాగ్దానా లు చేస్తుండడం గమనార్హం. అభివృద్ధి సరే ఫుట్ పాత్ లను పాల కులు మరిచారా? అని నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొద్దిపాటి వర్షం పడితే నగరం వర్షపు నీటితో మునుగుతుండడం తెలిసిన విషయమే. లోతట్టు ప్రాంతాల ప్రజల పరిస్థితి వర్ణనాతీతమేనని విమర్శ లున్నాయి. ప్రధానంగా కనకమహల్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, వీఆర్సీ సెంటర్, ఏసీ కూరగాయల మార్కెట్ కూడలి, ఆర్టీసీ, వేదయపాలెం సెంటర్, అయ్యప్ప గుడి సెంటర్ తదితర కోడళ్ళలో మామూలు రోజుల్లోనే ట్రాఫిక్ అధికంగా ఉంటుంది. పండుగలు, సెలవు దినాలలో ట్రాఫిక్ సుమారు పది

రెట్లు అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో ప్రతినిత్యం పాద చారులు వారి దినచర్యలో భాగమైన రోడ్ల పై రాకపోకలు సాగిం చాలంటే తడలిపోతున్నారు. దాంతో ఏ రూపాన వాహనాలు తమ ను ఢీ కొంటాయేమోనని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అందుకు ఫుట్ పాత్ లు లేని కారణమేనని చెప్పాలి. మరోపక్క రోడ్లు దాటాలంటే ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లు లేవు. గతంలో జిల్లా పోలీసు అధికారులు నగర వ్యాప్తంగా సిగ్నల్స్ లైట్లు ఏర్పాటు చేసినప్పటికీ అవి సక్రంగా పనిచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దాంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైందని విమర్శలు ఉన్నాయి. సిగ్నల్స్ లైట్స్ సక్రమంగా లేని కారణంగా వాహనదారులు ఇష్టాను సారంగా రాకపోకలు సాగిస్తున్నారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు పాదచారులు రోడ్లు దాటాలన్న, పక్కన నడవాలన్న భయాందోళనలకు గురవుతున్నారు. గతంలోనూ పలు ప్రాంతా లలో పాదచారులు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ముఖ్యంగా వాహనదారులకు పార్కింగ్ స్థలాలు లేక నడిరోడ్డులపైనే వాహనాలను పార్కింగ్ చేస్తు, పార్కింగ్ స్థలాలుగా వినియోగిస్తున్నారు. రోడ్ల మధ్య భాగాన (వన్ వే తరహాలో) ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, సైకిళ్లను రోడ్డు మధ్య భాగాన వాహనదారులు పార్కింగ్ చేస్తున్నారు. ఇటువంటి తరహా పార్కింగులు చేస్తుండడం, పార్కింగ్ స్థలాలు లేకనేనని వాహన దారులు వాపోతున్నారు.

పార్కింగ్ స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..

నగరంలో వాహనాల పార్కింగ్ స్థలా లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నాం. నగర వ్యాప్తంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి. పాదచా రుల కోసం ఫుట్ పాత్ లను ఏర్పాటు చేయాలి. పార్కింగ్ స్థలాలు లేక తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. ముఖ్యంగా కూడళ్ళ వద్ద సిగ్నల్ లైట్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అధికారులు సమస్యలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా 15వ వార్షికోత్సవం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం కడనూత ల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 15వ వార్షికోత్సవం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ వార్షికోత్స వానికి చీఫ్ గెస్టుగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఒంగోలు వైస్ ఛాన్సలరు ఆచార్య ఎం అంజిరెడ్డి , శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాద్ తో పాటు కావలి ఎమ్మెల్యే కళాశాల చైర్మన్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ పాల్గొన్నారని తెలిపారు. గెస్ట్ ఆఫ్ హానర్సుగా టెక్ మహేంద్ర హెచ్ ఆర్ మేనేజర్ అయినా విశాలాక్షి, కావలి ఆర్డీఓ సీన నాయక్, మైండ్ ట్రీ సీనియర్ మేనేజర్ అయిన బాలాజీ తో పాటు వర్చుస హెచ్ ఆర్ మేనేజర్ అభిషేక్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులు అతిథులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య చదివిన విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం లభ్య మవుతున్న ఉద్యోగ అవకాశాలతో పాటు సమాజంలో మెలగవలసిన నడవడికను క్లుప్తంగా విద్యార్థులకు తెలిపారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ వార్షిక అకాడమిక్ రిపోర్టులు ప్రజెంట్ చేయగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి అధ్యక్షులుగా వ్యవహరించాలని తెలిపారు. తదనంతరం వినోద కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

13న నేషనల్ లోక్ అదాలత్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లాలోని న్యాయ స్థానంలో మే 13వ తేదీ నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఈ లోక్ అదాలత్ లో జిల్లాలోని న్యాయ స్థానాలలో ఉన్న పెండింగ్ కేసులు సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్ మోటర్ ప్రమాదాల కేసులు, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా)పారిశ్రా మిక వివాదాలు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరిం చు కోవచ్చును.భారత ప్రధాన న్యాయమూర్తి ప్యాట్రన్ ఇన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయ మూర్తి రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో నేషనల్ లోక అదాలత్ మే13వ తేదీ నిర్వహిం చనున్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని ఆధ్వర్యంలో నెల్లూరు 9 మండల న్యాయ సేవాధికార సంఘాలు అనగా కోవూరు, కావలి, గూడూరు, వెంకటగిరి, ఆత్మకూరు ,కోట, ఉదయగిరి , సూళ్లూరు పేట, నాయుడుపేట నందు మే 13వ తేదీ నిర్వహిస్తారు. లోక్ అదా లత్ వల్ల ప్రజలకు త్వరితగతిన న్యాయం పొందే అవకాశం కోర్టు ఖర్చులు విలువైన సమయాన్ని కూడా ఆదా చేసుకోవచ్చు అంతేకాక లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు అప్పీలు కూడా ఉండదు. అందువల్ల వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

ధృతరాష్ట్రుడి పరిపాలనకు చరమగీతం పాడాలి:జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న వైసీపీ ప్రభు త్వ పరిపాలనలో పూర్తి స్థాయి లో వైఫల్యం చెంది ప్రజల విశ్వా సాన్ని పూర్తిగా కోల్పో యిందని, ధృతరాష్ట్రుడి పరిపాల నకు చరమగీతం పాడాలని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని ఏడవ డివిజన్ నవాబ్ పేటలో జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జనం కోసం జనసేన గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఆమె శనివారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో అనేక మోస పూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మద్యపాన నిషేధ హామీని నిలబెట్టుకోలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇష్టా రాజ్యంగా మద్యం షాపులు ఏర్పాటు చేశారని సామాన్య మధ్య తరగతి కుటుంబాల జీవన పరిస్థితులు అస్తవ్యస్తంగా మారా య న్నారు. ప్రజలపై మోయలేని భారాలు మోపారని, వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మిస్తామని చెప్పిన వైసిపి ఆచరణలో మాత్రం దాన్ని నిలబెట్టుకోలేదన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లేవని అనేక మంది యువత ఉద్యోగాలు లేక వారి భవిష్యత్తు అంధ కారంగా మారిందన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేనకు ఒక అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పవన్ కళ్యాణ్ ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్న ఈ కార్యక్ర మంలో జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్ ఫలితాలలో నారాయణ ప్రతిభ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు జెఈఈ మెయిన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాల విద్యార్థి సిహెచ్ వెంకట కార్తీక్ సాయి మస్తాన్ జాతీయ స్థాయి పిడబ్ల్యూడి క్యాటగిరిలో 36 వ ర్యాంక్ సాధించాడు. శనివారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి వెంకట కార్తీక్ సాయి మస్తాన్ ను వెంకట కార్తీక్ సాయి మస్తాన్ ను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి మాట్లాడుతూ ఇంటర్ మీడియట్ ఫలితాలలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచారాని తెలిపారు. జూనియర్ ఇంటర్ లో రాజ వెంకట హాసిని 465 మార్కులు సాధించినదని తెలిపారు. సెకండ్ ఇయర్ లో ఆలహరి విష్ణు ప్రియ 987 మార్కులు సాధించారని తెలిపారు. 20 శాతం మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ డ్ లో అర్హత సాధించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ మహేష్, ఏజిఎం పద్మారెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కామాక్షి తాయి అమ్మవారి సేవలో జిల్లా జడ్జి

విశాలాంధ్ర - నెల్లూరు: కామాక్షి తాయి అమ్మవారిని జిల్లా జడ్జి నెల్లూరు జడ్జి ఎల్ తేజోవతి వారి కుటుంబ సభ్యు లతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు అతిథులకు స్వాగతం పలికి శ్రీ లక్ష్మీ గణపతికి, శ్రీ మల్లికార్జున స్వామికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, కామాక్షి తాయి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తిని శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందించారు. ఆలయ అర్చకులు వేదాశీర్వ చనం అందించారు.

పెనుశిల కోన నిత్యాన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలసిన పెనుశిలలక్ష్మీ నరసిం హస్వామి దేవ స్థాన శాశ్వత నిత్యాన్న దాన పథకానికి కడప జిల్లా కు చెందిన దొంతు రెడ్డి రాజసింహారెడ్డి స్వా మి వారి శాశ్వత నిత్యా న్నదాన పథకంకు మహా రాజ పోష కులుగా ఒక లక్షల ఇరవై ఒక్క వేయి నూట పదహార్లు రూపా యలు విరాళంగా సహా య కమిషనరు, కార్య నిర్వహణాధికారి కె.జనార్ధన్ రెడ్డి ద్వారా ఆలయ సిబ్బందికి అం దించారు.

వైభవంగా మూడవ రోజు కుంభాభిషేకం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేవస్థానం కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమం మూడవ రోజు శనివారం మహా సంక ల్పం, గణపతి పూజ, పుణ్య హవాచనం, దేవతా కలకర్షణమ్, పూజ, జపం, శ్రీ విద్యా ఫొటో హోమం, యాగశాల ప్రవేశం, లఘు పూర్ణహుతి, దుర్గా సూక్తం, శ్రీసూక్తం, తదితర కార్యక్ర మాలు రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ కుంభాభిషేక మహోత్సవంకు దాతలు రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధర్మపత్ని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హైదరాబాద్ వాస్తవ్యులు కొలాన్ రాజా రెడ్డి ధర్మపత్ని పూజిత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహ రించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తాగునీరు, వసతి, అన్నప్రసాదం, ఉచిత ప్రసాదములు తదితర ఏర్పాట్లు దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు దేవస్థాన సహాయ కమిషనరు, కార్యనిర్వహణాధికారి డబ్బు గుంట వెంకటేశ్వ ర్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యు లు తిరువాయి పాటి నంద కుమార్ తిరు మూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, గుమ్మా రఘు రామయ్య, ఆములూరు విమల, గుంటూరు కామేశ్వరి, కాగొల్లు పద్మ, ముంగర శివకుమార్, ఎక్స్ అఫీసీఓ సభ్యులు ఎస్ శశి శేఖర్ శర్మ, అర్చకులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

జె ఈ ఈ మెయిన్- ఫలితాలలో కృష్ణ చైతన్య విజయదుందుభి

విశాలాంధ్ర - నెల్లూరు: ఏప్రిల్ 2023లో జరిగిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలను ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కృష్ణ చైతన్య ఐఐటి ప్రోగ్రాం, కృష్ణ చైతన్య ఎఎకెఎఎం హెచ్ టైఅప్ ప్రోగ్రాం, ఐన్ స్టీన్ క్యాంపస్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. సిహెచ్ అశోక్ రెడ్డి జాతీయస్థాయిలో 99.40 పర్సంటైల్ ను సాధించి ప్రథమ స్థానంలో వచ్చారు. ఎం వెంకట సుశాంత్, వై సాయి శ్రీపాద లకు 99.07 పర్సంటైల్ సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. కె.వెంకట శ్రీకృష్ణ 98.85 పర్సంటైల్ ను, వి రితిక ప్రసన్న జాతీయ స్థాయిలో 98.36 పర్సంటైల్ సాధించారు. ఒక్క నెల్లూరుకే పరిమితమై ఒకే క్యాంపస్ నుండి కృష్ణ చైతన్య కళాశాల ఐఐటి కోచింగ్ ఇచ్చినప్పటికీ 95 పర్సంటైల్ కు పైన 10 మందికి 90 పర్సంటైల్ కు పైగా పర్సంటైల్ కు పైగా 16 మంది విద్యార్థులు సాధించారు. 80 పర్సంటైల్ కుపైన 26 మంది విద్యార్థులు సాధించారు. ఇంతటి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థివిద్యార్థులను కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, పి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. కృష్ణ చైతన్య కళాశాలలు ఆకాష్ న్యూఢిల్లీ వారితో కలిసి ఐఐటి జేఈఈ నీట్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాములను విద్యార్థులకు అందిస్తున్నామని డైరెక్టర్లు తెలియజేశారు. పగడ్బందీ విద్యా ప్రణాళిక అన్ని వసతులతో కూడిన ఏసీ క్యాంపస్

అత్యుత్తమ స్టడీ మెటీరియల్ అత్యంత అనుభవం కలిగిన అధ్యాపక సిబ్బంది నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండే యజ మాన్యం కారణంగా ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించ గలిగామని డైరెక్టర్లు తెలిపారు. పటిష్టమైన విద్యా ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపకులు అన్ని వసతులతో కూడిన క్యాంపస్ ను విద్యార్థులకు అందిస్తూ సామాన్య విద్యార్థులను సైతం జాతీయ స్థాయి ఫలితాలను సాధించే విధంగా కృష్ణ చైతన్య యజమాన్యం కృషి చేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి జూనియర్ కళాశాల డీన్ సురేష్ బాబు అకాడమిక్ డీన్ రాంగోపాల్ రెడ్డి అడ్మిన్ డీన్ రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- జేసీకి రైతు సంఘాల సమాఖ్య వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ, జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్‌కు రైతు సంఘాల సమాఖ్య నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సమాఖ్య అధ్యక్షులు సి.కోటిరెడ్డి మాట్లాడుతూ మొదటి పంట కాలంలో పీపీసీలకు ధాన్యం తోలిన రైతులకు బకాయిలను చెల్లించాలన్నారు. ఈ వారంలో అకాల వర్షం కారణంగా కందుకూరు, కావలి డివిజన్లోని పలు గ్రామాలలో మామిడి కాయలు రాలిపోయాయని, వరి పంటకు వాటిల్లిందని తెలిపారు. ధాన్యం అమ్మిన రైతులకు రావలసిన రవాణా చార్జీలు, హమాలీ కూలీలు ఇవ్వాలని కోరారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. సమాఖ్య నాయకులు డి.శంకర్ రెడ్డి లు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

లక్ష్మీనరసింహాపురంలో 'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర-మనుబో లు: సర్వేపల్లి నియోజక వర్గం ప్రతి ఇంటి పెద్ద బిడ్డ పెద్దలు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలుమేరకు శనివా రం మనబోలు మండలంలోని లక్ష్మీ నరసింహా పురం గ్రామంలో ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్, ఉప్పలపాటి రమేష్ నాయుడు సచివాలయం కన్వీనర్ ఉప్పలపాటి శ్రీనయ్య నాయుడు ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహిం చారు. ప్రతి ఇంటికి వెళ్ళినపుడు ప్రజలు జగన్ అన్న ప్రభుత్వం కి తమ పూర్తి మద్దతు తెలుపుతూ, జగన్ అన్న స్టికర్, వారి ఇంటికి, వారి ఫోన్ కి వేసుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి శాశ్వత సిఎంగా, కాకాణి గోవర్ధన్ రెడ్డి శాశ్వత శాసనసభ్యులుగా ఉంటారని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో మానికొండ భాను ప్రసాద్. గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించిన ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు అన్నమయ్య సర్కిల్ లోని జూనియర్ కళాశాల విద్యా ర్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. జాతీయస్థాయి పోటీ పరీక్ష అయిన జేఈఈ మెయిన్స్ లో ఉత్తీర్ణులై జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించడం విశేషం. ఓవెల్ జూనియర్ కళాశాల నుంచి మొత్తం 68 మంది జేఈఈ మెయిన్స్ కు హాజరు కాగా అందులో 22 మంది జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించిన విద్యార్థులను ఓవెల్ విద్యాసంస్థల సిఎండి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రంగి శెట్టి వేణు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పదిమందిలో ముగ్గురు జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన జేఈఈ మెయిన్స్ లో విజయం సాధించి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. అత్యుత్తమ విద్యా ప్రమాణాలు తమ లక్ష్యం అని పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో సీఈవో రంగిశెట్టి ప్రమీల, జిఎం మహదేవ్, ఏజిఎం గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ తదితరులు న్నారు.

ఆహ్లాదం, ఆనందం, షాపింగ్ కు తాజ్ మహల్ ఎగ్జిబిషన్

- తాజ్ మహల్ ప్రత్యేక ఆకర్షణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు పట్టణంలో మును పెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో రెడ్ ఫోర్ట్ ముఖద్వారంతో 100 అడుగుల అతి భారీ తాజ్ మహల్ సెట్టింగ్ తో స్థానిక వైఎంసిఏ గ్రౌండ్లో శనివారం సాయంత్రం ఎగ్జిబిషన్లో ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 38వ డివిజన్ వైసీపీ నేత, మాజీ కార్పొరేటరు రాజేష్, 38వ డివిజన్ ఇంచార్జ్ ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు పెద్దలకు వినోదాన్ని, విజ్ఞానాన్ని ఆహ్లాదాన్ని అందించ దానికి ఈ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగప డుతుందని వారు పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్లో జెయింట్ వీల్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, కొలంబస్, ఫ్రెడ్జ్ బీ, టోరాటోరా, ఎయిర్

బౌన్సర్, జంపింగ్ వాటర్ బోర్డు, స్కార్పియో,మినీ ట్రైన్ తోపాటుగా రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసినటువంటి అనేక రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్ నిర్వహకులు గోపి, సునీల్, కరిముల్లా తదితరులు మాట్లాడుతూ 60 రోజుల పాటు నెల్లూరు నగరంలో జరిగే ఈఎగ్జిబిషను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అదుపు తప్పి కరెంట్ పోల్‌ని ఢీకున్న కారు

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు కి చెందిన ఏపి 39 డి జె 6703 నెంబరు గల కారు నెల్లూరు నుండి రాపూరు కు వస్తు రాపూ రు 7 కిలో మీటర్లు వుండగా అదుపు తప్పి కరెంట్ స్తంభానికి ఢీకొంది. దీంతో కరెంటు స్తంభం వాలింది. కారు ముందు బ్యానెట్ డ్యామే జ్ అయ్యింది. కారు లో వున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. తృటిలో ప్రమాదం తప్పింది.

దేవాదాయ శాఖ భూములు మాయం

-విచారణ జరపాలని
బిజెపి రాష్ట్ర నేత మిడతల రమేష్ డిమాండు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: దేవాదాయ శాఖలో భూములు మాయమ య్యాయని బిజెపి రాష్ట్ర నేత మిడతల రమేష్ ఆరోపించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ల క్రితం వరకు దేవాదాయ శాఖ పరిధిలో 3,80, 600 ఎకరాల భూమి ఉన్నట్టు దేవాదాయ శాఖ అధికారులు చూపిం చేవారని తెలిపారు. ఇటీవల 41340 ఎకరాలు భూమి తగ్గించి దేవా దాయ శాఖ అధికారులు చూపుతున్నారని పేర్కొన్నారు. దేవదాయ శాఖ భూము లు మాయం కావడంపై ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఐఏఎస్ అధికారులతో కలిపి హై లెవెల్ కమిటీ వేసి విచారణ నిర్వ హించాలని డిమాండ్ చేశారు. భూములు మాయం వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యమా, భూకబ్జాదారుల పాత్ర ఉందా అనేదానిపై నిగ్గు తేల్చాల్సి న అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

శంకరన్ హత్య హేయమైన చర్య

తమిళనాడులో బిజెపి దళిత నేత శంకరన్ హత్య హేయమైన చర్య అని బిజెపి నేత మిడతల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శంకరన్ హత్య ను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు.

మొక్కుబడిగా పౌర హక్కుల దినోత్సవం

- ఎంపీపీ కి అందని సమాచారం
- అధికారుల తీరుపై ఎంపీపీ ఆగ్రహం
- పని ఒత్తిడి వల్ల చెప్పలేకపోయామన్న తహశీల్దారు

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: పౌర హక్కులకు భంగం కలగ కుండా, సమాజంలో వారికి ఎలాంటి అభద్రతాభావం లేకుండా వారికి అవగాహన కల్పిస్తూ సమాజం పట్ల బాధ్యత పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవం సభలు ఏఎస్పేట మండలంలో మొక్కుబడిగా జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పలు శాఖల సమన్వయ లోపం పలు శాఖల అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ పౌర హక్కుల దినోత్సవం సమావేశంలు దళిత కాలనీ లలో మొక్కు బడిగా జరుగుతున్నాయని ప్రజలు చర్చించు కుంటున్నారు. శనివారం ఏఎస్పేట మండలం రాజవోలు దళిత కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సమావేశం తాసిల్దార్ సుభద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఉండాల్సిన ఎంపీపీని సమావేశానికి పిలవడం అధికారులు విస్మరించారు. దాన్తో ఎంపీపీ పద్మజా రెడ్డి అధికారుల తీరును తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన సమావేశాలను మొక్కుబడిగా నిర్వహించడం పై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీపీని పిలవకపోవడం గురించి తహశీల్దారును వివరణ కోరగా వివిధ రకాల పని ఒత్తిడి వల్ల పిలవలేకపోయామని తెలిపారు.

ఇకపై అలా జరగకుండా చూసుకుంటామని ఆమె తెలిపారు. పలు శాఖల మండల స్థాయి అధికారులు సైతం ఈ సమావేశానికి హాజరు కాలేదు. సర్పంచ్ నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం భాస్కర్ డిటి సతీష్ కుమార్, ఎంపీటీసీ వీరయ్య, వీఆర్వో చిన్నక్క ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

సిబ్బందికి పలు సూచనలు చేసిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 50/1 ఖాజీ పేట, 50/2 కామాక్షి నగర్ కట్ట, 52/1 ఇసుకడొంక, 52/2 గోపురం వీధి వార్డు సచి వాలయాలను కమిషనర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని ఇన్స్‌పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై నేరుగా సూచనలు పొందాలని కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకో వాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం లో వస్తున్న విజ్ఞాపనలను పరిష్కరించేందుకు సంబంధిత విభాగం

ఉన్నతాధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. పాఠశాలల్లో జరుగుతున్న "నాడు - నేడు" నిర్మాణ పనులు పురోగతిని ఎప్పట కప్పుడు ఆన్లైన్ చేయాలని కమిషనర్ సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్ప కుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సచివాలయానికి సంబంధించిన అన్ని రకాల రికార్డులను జాగ్రత్తగా పదిల పరచాలని, బైట్ డోర్ బాధ్యతల వివరాలను మూమెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కమిషనర్ సూచించారు.

వ్యర్థాలు చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధి స్తామని కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. స్థానిక 3, 4 డివిజనులు మైపాడు గేట్, జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతాల్లోని సచివాలయాల్లో శానిటేషన్ మస్టర్ పాయింట్లను కమిషనర్ శనివారం ఉదయం 6 గంటలకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఇన్‌స్పెక్షన్ రిజిస్టర్ తో పాటు స్పందన రిజిస్టర్ ను సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. వసూలు చేసిన పన్నులను సకాలంలో డిపాజిట్ చేయాలని, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సచివాలయాల ప్రాంగ ణంలో ప్రదర్శించాలని కమిషనర్ ఆదేశించారు. డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరును కమిషనర్ పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా డివిజనుల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ తడి, పొడి చెత్తను విడివిడిగా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. చెత్తను రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చి తిరిగి ప్రకృతిలోకి తీసుకురాగలమని కమిషనర్ ప్రజలకు వివరించారు. వాహనాలకు కాకుండా బహిరంగ ప్రదేశాల్లో, డ్రైను కాలువల్లో చెత్తను వేయడం వలన దోమల వ్యాప్తి పెరిగి అనారోగ్యాలు కలుగుతాయని కమిషనర్ పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని అవగాహన కల్పిస్తూ సచివాలయాల పరిధిలోని ప్రతీ ఇంటికి నోటీసులు అందించాలని కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, శానిటేషన్ విభాగం సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

రీసైక్లింగ్‌కి అనువుగా చెత్తను సేకరించండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని చెత్తను సేకరిస్తున్న పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులు తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించిన పుడే రీసైక్లింగ్ ద్వారా కంపోస్ట్ ఎరువులను తయారుచేసి పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా మార్చ వచ్చునని కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. దొంతాలి డంపింగ్ యార్డు నిర్వహణ పనితీరును ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచి అత్యుత్తమ వేస్ట్ మేనేజ్మెంట్ విధానంలో భాగంగా కార్పొరేషన్ కు సహకరించేలా అధికారులు, సిబ్బంది చైతన్య పరచాలని కోరారు. దొంతాలి డంపింగ్ యార్డులో జరుగుతున్న పనులను పర్యవేక్షించిన కమిషనర్ యార్డులో ఆధునికరీ సైక్లింగు పద్ధతి ద్వారా సమయాను కూలంగా చెత్తను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' ద్వారా 1కోటీ 45 లక్షల కుటుంబాలను కలిసి మమేకమయ్యాం

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి 45 లక్షల కుటుంబాలను పార్టీ నేతలు కలిసి వారితో మమేకమయ్యారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ జిల్లా కార్యాల యంలో శనివారం రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 1కోటి 45 లక్షల కుటుంబాలను పార్టీ నేతలు కలిశారు. కులాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. టిడిపి హయాం లో కలెక్టర్ కు కూడా అధికారాలు లేవని, అప్పట్లో జన్మ భూమి కమిటీలే లబ్ధిదారులను నిర్ణయించేవారన్నారు. ఇప్పుడు అర్హులందరికీ సంక్షేమ పథకాలు వస్తున్నాయి. అందుకే ప్రజలు జగన్మోహన్ రెడ్డి స్టికర్‌ను తమ ఇంటికి అంటించు కుంటున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి కనుమరుగు అయిందని, బి.ఆర్.అంబేద్కర్ కు భారత్ రత్న రావడానికి తానే సిఫారసు చేశానని చంద్రబాబు చెప్పడం బాధాకరం అన్నారు. బి.ఆర్. అంబేద్కర్ కాలి గోటికి పనికిరాని చంద్రబాబు ఆయన గురించి సిఫార్సు చేశాడనడమా? దళితుడిగా పుట్టాలని ఎవరు కోరుకుంటారు? అని గతంలో చంద్రబాబు అన్నాడు. చంద్రబాబుకు మతిమరుపు పెరిగింది. ఇప్పుడు పిచ్చి కూడా పట్టినట్లుంది. చంద్రబాబు మంచి పాలన అందించి ఉంటే, ఎందుకు 23 స్థానాలకే పరిమితమయ్యాడు. ఈ సారి కుప్పంలో కూడా చంద్రబాబుకు ఓటమి తప్పదు ఎన్.టి.ఆర్. చేసిన పనులే చెప్పుకుంటున్నారు. టిడిపి నాయకులు ఏమిచేశారో చెప్పలేక పోతున్నారు. రాజ్యాంగ విలువలు గురించి చంద్రబాబుకు మాట్లాడే హక్కు లేదన్నారు. ప్రతి సర్వేలో కూడా జగన్మోహన్‌రెడ్డికే ప్రజలు మద్దతు ఇస్తున్నారు. అది చూసి చంద్రబాబు తట్టుకోలేక పోతు న్నాడన్నారు. మెగా పీపుల్ సర్వే విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని మంత్రి కాకాని అన్నారు .

స్వామి సన్నిధిలో సేవ ఎంతో తృప్తి: జడ్‌పిటిసి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో భక్తులకు సేవలందించడం ఎంతో తృప్తిని ఇస్తుందని జడ్పిటీసీ ఇంటూరి భారతి అన్నారు. ప్రతి శనివారం దేవస్థానం సన్నిధానంలో జరిగే అన్నదానం కార్యక్రమంలో భక్తులకు ఆహార పదా ర్థాలను సేవకురాలిగా వడ్డించారు. ప్రతి శనివారం స్వామి సన్నిధిలో భక్తులకు పలురకాలుగా సేవలను జడ్పిటీసీ ఇంటూరి భారతి అందిస్తున్నారు. అనంతరం స్వామిని దర్శించుకొని మండ లంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించానని తెలిపారు.

పారిశుధ్య పరిరక్షణే ధ్యేయంగా వార్డు సభ్యురాలు ఆరీఫా

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచా యతీలో వార్డు సభ్యులు వారివారి వార్డులలో పారిశుధ్య పనులను పంచాయతీ కార్మికులచే దగ్గర వుండి చే యిస్తున్నారు, అందులో 7 వ వార్డు సభ్యురాలు సయ్యద్ అరీఫా వార్డు లోని ప్రజలకు పారిశుద్ధ్యం పై తీసుకోవలసిన జాగ్రత్త లు, పద్ధతుల గురించి తెలుపుతూ వీధిలైట్లు, నీటి సమస్యలున్న తెలిపిన వెంటనే ఆ సమ స్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందా రు. సయ్యద్ ఆరిఫా విద్యావంతురాలు, 7వ వార్డు మెంబరే కాకుండా అందరికి సేవలందించే అందుకు మేజర్ పంచాయతీ సచివాలయం బిట్ 1కన్వీనర్ ఎస్‌టి, ఎస్‌సి, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా కూడా ఆమె సేవ లందిస్తున్నారు.

వెంకయ్యను కలిసిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఇరువురు భేటీ అయ్యి జిల్లా రాజకీయాలు వివిధ రకాల అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య, వైసీపీ పివెంకటాచల మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచే జగద్గురు ఆది శంకర సంస్మరణోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : గాంధీ బొమ్మ సమీపంలో సండే మార్కెట్ ఎదురు వీధిలో చక్రాలవారి ట్రస్ట్ నిర్మించిన ఆదిశంకర ధ్యాన మందిరంలో ఏప్రిల్ 30 నుండిమే6 వరకు జగద్గురు ఆదిశంకర భగవత్పాదుల సంస్మరణోత్సవాలు ఆదిశంకర ధ్యాన మందిర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ప్రతిదినం సాయంత్రం 6గంటల నుండి ఆశ్రమాధి పతులచే అనుగ్రహ శుభాశీస్సులు బ్రహ్మశ్రీ గుడ్లదొన వెంకటసాయి ఆంజనేయ వరప్రసాద రావుచే 'సుందరకాండ' ప్రవచనం జరుగుతోంది. భక్తులు విచ్చేసి సహాయ సహకారాలు అందించి కార్యక్రమం విజయవంతం చేసి శంకర కృపా కటాక్షములు పొందాలని చక్రాల ఆనంద కుమార్ మేనేజింగ్ ట్రస్టీ చక్రాల వేంకట లక్ష్మీ నరసింహం, మేనేజర్లు ఆహ్వానం పలికారు.

పేరెంట్స్ సమావేశం

విశాలాంధ్ర-లింగసముద్రం: మండల పరిధిలోని ఉట్లవారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో పేరెంట్స్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా ఎంపీడీవో శేషుబాబు యర్రారెడ్డి పాలెం సర్పం చి డబ్బు కొట్టు మల్లికార్జున హాజర య్యారు. ఈ సమావేశంలో పాఠశాల సామాజిక తనిఖీ, ప్రగతి పత్రాల పంపిణీ చేశారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ డబ్బు కొట్టు మల్లికార్జున 5వేల రూపాయలు విలువగల ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం పేరెంట్ కమిటీ పాఠశాల సిబ్బంది సర్పంచి మల్లికార్జున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ ధనమ్మ ఉపాధ్యా యుల షేక్ బాబు డి మాధవరావు వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేష్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్రవంతి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాకర్ల సురేష్ దేవస్థానానికి లక్ష విరాళం

విశాలాంధ్ర- ఉదయగిరి: నియోజక వర్గం పరిధి లోని వరికుంటపాడు మం డలం తోటలవారి చెరువు పల్లి గ్రామంలో వెలిసి ఉన్న అభయాం జనేయ దేవస్థానంకు లక్ష రూపాయల విరాళం శనివారం కాకర్ల చారిట బుల్ ట్రస్ట్ అధినేత టిడిపి నాయకులు కాకర్ల సురేష్ దేవాలయం ధర్మకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తలు మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంజీవిని ఆరోగ్య రథం ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కాకర్ల సురేష్ ట్రస్ట్ తరఫున యువతకు మహిళలకు స్వయం ఉపాధి పొందేందుకు అనేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి జీవనోపాధికి కల్పించారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న ఏకైక నాయకుడు కాకర్ల సురేష్ అని అభివర్ణించారు. ఆరోగ్య రథం ద్వారా తన గ్రామంలో ఉచితంగా వైద్య పరీక్ష సేవలు నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూల వెంకటేశ్వర్లు, మాలాద్రి, కోలా నాగేశ్వరరావు, పగడాల హజరత్తయ్య, మనీ, సుంకేసుల నరసింహులు , మాలకొండయ్య, పట్టి రవి పాల్గొన్నారు.

తప్పి పోయిన పిల్లలు అప్పగింత

విశాలాంధ్ర- బిట్రగుంట: ఇటీవల ప్రకాశం జిల్లా చీమకుర్తిలో తప్పిపోయిన పోలా అనిల్(9), చందు(8) పిల్లలను శుక్రవారం రాత్రివారి తల్లి దండ్రులకు అప్పగించినట్లు బిట్రగుంట ఇన్‌చార్జి ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం తప్పిపోయిన పిల్లలు బోగోలు మండలం తాళ్లూరు లో సంచరిస్తుండగా సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి అన్నపూర్ణ వారిని గుర్తించి బిట్రగుంట పోలీస్ స్టేషన్లో అప్పగించారు. వారి వద్ద నుండి సమాచారాన్ని సేకరించిన పోలీసులు ప్రకాశం జిల్లా పోలీసుల ద్వారా వారి తల్లిదండ్రులను పిలిపించి పిల్లలను అప్పగించారు. పిల్లల మిస్సింగ్ విషయమై చీమకుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో సైతం వైరల్ అవుతున్నట్లు వారు తెలిపారు.

వీరభద్ర స్వామి దేవాలయం వద్ద మజ్జిగ వితరణ

విశాలాంధ్ర-మనుబోలు: శ్రీ సేవానాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మనుబోలు మండల కేంద్రమైన మనుబో లు లోపల వీరభద్ర స్వామి దేవాల యం వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి చల్లటి మజ్జిగ, చల్లటి మంచి నీటిని ఉచితంగా ఇచ్చారు. ఇది వరకే ఈ కార్యక్ర మాన్ని ఏప్రిల్ మొదటి వారం నుంచి ట్రస్ట్ సభ్యులు మొదలుపెట్టారు. వందల మంది గ్రామస్థులు మజ్జిగను సేవించి, ట్రస్ట్ ద్వారా శ్రీనాథ్ రెడ్డి తల పెట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఈ ఉచిత మజ్జిగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది మరియు ప్రజలందరూ కూడా ఎండలకు తగు జాగ్రత్తలు పాటిస్తూ తమ పనులను పూర్తి చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సేవానాదం ట్రస్ట్ సభ్యులు చంద్ర, ప్రసన్న, తరుణ్, నిఖిల్, పవన్,కోసూరు సురేష్, మహిధర్, భార్గవ్, గిరీష్, సుకుమార్, ప్రేమ్, పరిమళ ప్రభాకర్ , తుపాకలగిరి, సురేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: పాఠశాలలకు సెలవులు సందర్భంగా శనివారం రాపూరు మండలంలోని గోనుపల్లి పాఠ శాలలో అంతర్జా తీయ నృత్య దినోత్స వం, విద్యా సంవత్సర ముగింపు సంద ర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, గ్రామస్తులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉ పాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారని విద్యార్థులు వివిధ రకాలుగా ఆధ్యాత్మికతతో కూడిన భక్తి గీతాలు, సందేశాత్మక, రసమయి సినిమా పాటలు ఆలపిస్తూ, నృత్య ఉపాధ్యాయులు పెంచెలయ్య (కలువాయి) మార్గ నిర్దేశనంలో నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం విద్యార్థులకు ముఖ్య అతిథిగా ఎంఇఓ జి. శ్రీనివాసులు, విశిష్ట అతిథి సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, గౌరవ అతిథి నెల్లూరు రవీంద్రారెడ్డి, రాపూరు రిజిస్ట్రార్ నందకిషోర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మోపూరు ప్రసన్న నెల్లూరు శివకుమార్ రెడ్డి, మల్లి కార్జునరెడ్డి(వైసిపి నాయకులు), ఉపాధ్యా య బృందం, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళికా బద్ధంగా నిర్వహించిన కల్చరల్ కమిటీ ఇన్ చార్జ్ లక్ష్మీ విజయ, భాగ్యలక్ష్మి,విజయలక్ష్మి(హిందీ)కి , పరంధామయ్య (సోషల్) కి, శ్రీనువాసులు (ఇంగ్లీష్), ప్రసాద్‌కి, ఈ కార్యక్రమంలో పాల్గొని జయవంతం చేసిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లి దండ్రులకు, కమిటీ సభ్యులకు, లక్ష్మీ శంకరమ్మకి (మధ్యాహ్న భోజనం నిర్వాహకులు), ఆదిలక్ష్మి ,వాచ్ మెన్ పులగల నరసింహులుకు ఆచార్య నాగేంద్ర కుమార్ కృతజ్ఞతాభివందనల అఉతెలిపారు.

మర్రిపాడులో ఏపీఎంఐ ప్రాజెక్టు డైరెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-మర్రిపాడు: ఏపీఎంఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు శనివారం మర్రిపాడు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మర్రిపాడు, పల్లవోలు గ్రామాల్లో రైతులు తమ పంట పొలాల్లో అమర్చుకున్న సుధాకర్ డ్రిప్ పరిక రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఆయన పలు సూచనలు, సలహాలు చేశారు. 2022 -23 సంవత్సరానికి 2900 హెక్టార్ల లక్ష్యం కాగా నెల్లూరు జిల్లాలో ఇప్పటివరకు 3436.67 హెక్టార్లుకు రైతులకు బిందు తుంపర్ల పరికరాలు అందించినట్లు ఆయన తెలిపారు .సుధాకర్ డ్రిప్ పరికరాల వాడకంపై రైతుల అనుభవాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యం ఐ ఈ బాలాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

షాదీ మంజిల్ పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోటమిట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన షాదీ మంజిల్ ప్రాంగణాన్ని కమిష నర్ వికాస్ మర్మత్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. వివిధ అంతస్తుల్లో వివాహ వేడుకల కోసం చేసిన ఏర్పాట్లను, మౌలిక వసతులను కమిషనర్ పరిశీలించారు. ప్రాంగణం అత్యంత పరిశుభ్రంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి సమద్, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ చంద్రయ్య, ఏ.ఈ మాధవి పాల్గొన్నారు.

కోవూరుపల్లిలో టీబీ ముక్తి భారత్ అభియాన్

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కోవూరు పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి లో శనివారం ప్రధాన మంత్రి టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధికారి సీమతబసం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. దాతల నుండి సేకరించిన విరాళాలతో అతి నిరుపేద లైన పదిమంది టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం నిత్యా వసర సరుకు లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో టీబీ వ్యాధి బారిన పడిన వారు ఎక్కువగా పేద మధ్య తరగతి వారే నని ఇతర అంటు వ్యాధులతో పోల్చుకుంటే టిబి బారిన పడిన వారు అధిక సంఖ్యలో మరణిస్తా రన్నారు. రాబోవు 2025 నాటికి సంపూర్ణ టీబీ నిర్మూలనా దిశగా ప్రచారాన్ని ప్రజల్లోకి ఉద్యమంలో తీసుకు వెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సులోచన, కృష్ణారెడ్డి, రమా, ఇలియాజ్, మేరీ పాల్గొన్నారు.

వెంకయ్య నాయుడుని కలిసిన పిఎంపీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వెంకటాచలంలోని స్వర్ణ భారత ట్రస్ట్‌లో శనివారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి శాఖవరపు వేణు గోపాల్ ఆధ్వర్యంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ని కలిసి, 60 సంవత్సరాల పీఎంపీ సావనీర్ ను అందించారు. అందులో వెంకయ్య నాయుడు ఇచ్చిన సందేశంను ముద్రించిన పేజీ చదివి చాలా బాగుందని, పిఎంపి సభ్యులకు అభినందనలు తెలియజేశారు. నేటి ఆధునిక యుగంలో పల్లె ప్రాంతాల్లో వైద్యం గగనమైందని, మీలాంటి వారి ప్రాథమిక వైద్యం వల్ల ప్రజలు కొంత ఆరోగ్యాన్ని మెరుగుపరచు కుంటున్నారని, సావనీర్ లో పొందుపరిచిన వైద్య విజ్ఞానం నలుగురికీ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాసు లు, దూడల సుధాకర్, అరిగెల శరత్ బాబు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక తహశీల్దారు కార్యా లయంలో చలివేంద్రం ను తహశీల్దార్ సాన శ్రీనివాసు లు రెడ్డి శనివారం ప్రారం భిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సబ్ రిజిస్ట్రారు, సబ్ ట్రెజరీ కార్యాలయాలలో సేవల పొందేందుకు ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రజలు రాక పోకలు సాగిస్తుంటారు. వారి దాహార్తి తీర్చుకునేందుకు చలి వేంద్రం ఉపయో గపడుతుందన్నారు.ఈకార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెం టు షేక్ సందని, మండల సర్వేయర్ రవి , వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం రూ.8,15,926



విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలం లోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించు కొనుటకు రాష్ట్రం నలు మూలలనుంచి భక్తు లు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కలు తీర్చుకొన్నారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంకు 8,15,926 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 5,700 రూపాయలు, కుంకుమార్చన ద్వారా 25,240రూ, తల నీలాల ద్వారా రూ.44,850 , వాహన పూజలద్వారా రూ.3,400 ప్రత్యే క దర్శనం ద్వారా రూ.2,29,500, స్థల పురాణం ద్వారా రూ.980, రూము అద్దెలు ద్వారా రూ.29,040, కవర్లు ద్వారా రూ.6,750, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.2,03,785, అన్న ప్రసాదాల ద్వారా రూ.2,62,681, వివాహాల ద్వారా రూ.4000లు, మొత్తం రూ.8,15, 926 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

నాడు-నేడు -2 పనులను పూర్తి చేయాలి: ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లో నాడు-నేడు-2 పోగ్ర స్ లో వున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ వీర్రా జు ఆధ్వర్యం లో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ పాల్గొ న్న సమీ క్షా సమావేశంలో పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు, విద్యా కమిటి చైర్మన్‌లకు, ఇంజ నీరింగ్ అసిస్టెంట్‌లతో, అంగన్‌వాడి సూపర్ వైజర్ లతో మండల ప్రజాపరిషత్ కార్యాలయం లోని సమావేశం హాలులో శనివారం సమీక్షా సమావే శం నిర్వహిం చామని మండల అభివృద్ధి అధికారి వీర్రాజు తెలిపారు.

రాజా రవివర్మ జయంతి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్, సిపి అండ్ పి.హెచ్.పి డబ్ల్యూఎ సంయుక్త ఆధ్వర్యంలో పొదలకూ రు రోడ్డులోని రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ కా ర్యాలయంలో శనివారం ప్రముఖ చిత్రకారు లు రాజా రవి వర్మ 175 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ మాట్లాడుతూ రాజా రవి వర్మ పేరుపై తమ ట్రస్ట్ నడుస్తుందని, రవివర్మ రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సర్వీసెస్ గా పిలుచుకుంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. చిత్రకారుని పేరు మీద సేవా కార్యక్రమాలు చేస్తున్న మొట్టమొదటి సంస్థ తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, డివిజన్ అధ్యక్షులు గోరంట్ల శేషయ్య, వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జే.వసుంధర, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొంతి శ్రీధర్, ఉపాధ్యాయులు సుభహాన్ నారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నవ రత్నా లు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసిన గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. స్థానిక అక్కచెరువు పాడు ప్రాంతం లోని జగనన్న కాలనీ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లే అవుట్ల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు, పచ్చదనం వంటి మౌలిక సదుపాయాలను త్వరిత గతిన కాంట్రాక్టర్లు కల్పించాలని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ విభాగం ఆర్.ఐ(రూరల్), గనుల శాఖ డి.డి, కాంట్రాక్టర్లు, సచివాలయ వార్డు అమెనిటీస్, విఆర్వో కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో చెరువు కట్ట పూర్తి చేసినందుకు రుణపడి ఉంటాం

- వైస్ సర్పంచ్ తులసి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం జట్ల కొండూరు గ్రామంలో పాకా ల చెరువు కట్ట 20 లక్షలతో పూర్తి చేసి కట్ట వేసి పూర్తి చేసినందుకు తమ పొలాలు లోకి వెళ్లడంతో రైతులు చాలా సంతోషంగా ఉండారని మంత్రికి మా గ్రామం రుణపడి ఉంటామని బండేపల్లి ఉప సర్పంచ్ ఆవుల తులసి రామ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు జట్ల కొండూరు పంచాయతీ రైతులు పాకాల చెరువు కట్ట పూర్తి వేసినందుకు సీఎం జగన్ మంత్రి కాకాని చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరు పుట్టి నుండి రైతులు వారి పొలాల్లోకి వరినట్లు వేసుకోవాలన్నా ,ఎరువులు తీసుకొని పోవాలన్న, పురుగులు మందు పిచికారి చేయాలన్నా, పండిన పంట తీసుకోవాలన్న ,దారులు లేక చాలా ఇబ్బందులు పడుతుండేవారు.ఈ సమస్యను మేము మంత్రి కాకాని దృష్టికి తెలియజేయడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చెప్పి పాకాల కట్ట పని దాదాపు 20 లక్షల రూపాయలతో మంజూరు చేసి పూర్తిగా కట్టవేసి రైతుకు నేరుగా వారి వారి ఫలాల్లోకి వెళ్లడం జరుగుతుంది అని అన్నారు.ఈరోజు రైతులు పండించిన పంటలకు దారి ఉండటంతో పండించిన పంట వెంటనే అమ్ముకొని లాభపడటం జరిగిందని తెలియజేశారు.ఎన్నో సంవత్సరాలు నుండి ఎవరు చేయని పనిని వ్యవసాయ శాఖ మంత్రి పాకాల చెరువు కట్ట వేసి రైతులకు దారి చూపించి వారి మనసులో చిరస్థాయిగా నిలబడి పోయారని అన్నారు.ఈ కట్ట పూర్తి చేసినందుకు మా గ్రామ ప్రజలు జీవితకాలం రుణపడి ఉంటారని అన్నారు. అంతేకాకుండా జట్ల కొండూరు ప్రజలు వారు సాగు చేసుకుంటున్నా పొలాలకు అడంగల్ లో పేర్లు ఎక్కిన వారు ఈ రీ సర్వేలో కాకాని గోవర్ధన్ రెడ్డి సహకారంతో అడంగల్ లో పేర్లు ఎక్కించి ప్రతి ఒక్కరూ బి ఫామ్ పట్టా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సురేష్, ఏడుకొండలు ,ఆవుల భాస్కర్ ,రమేష్ ,మాధవ్, పెంచలమ్మ ,సునీల్ ,కోటి, రఫీ ,శ్రీకాంత్ ,రైతులు పాల్గొన్నారు.

కన్నుల విందుగా పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం



విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం పండితులు నాగరాజు స్వామి వేదమంత్రాలతో అంగ రంగ వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణం మండపం లో నిర్వహించారు. శనివారం ఉదయం 5గంటలకు స్వామి వారికి ప్రధాన అర్చకులు సీతా రామయ్య స్వామి, పెంచల పెం చల య్య స్వామి, అర్చకులు శశిస్వా మి,త్రినాథ్ స్వామి,నాగ రాజు స్వామి, వినోద్ స్వామి, మల్లికార్జున స్వామి, మధుస్వా మి, సాయి స్వామి,వర్ధన్ స్వామి తదితర అర్చకుల, పండి తుల వేద మం త్రల నడుమ స్వామి వారికి అ భిషేకాలు, ప్రత్యేక పూజలలో స్వామివారిని భక్తు లు నేత్రా నందంగా, నయనా నందకరం గా దర్శించుకోన్నారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నిత్య కళ్యాణ మండ పం లో మేళతాళల మధ్య పండితు ల వేద మంత్రాల నడుమ స్వామి వారి కళ్యాణాన్ని నయనానం ద కరంగా భక్తులు దర్శించుకున్నారు.సాయంత్రం దీపాలంకర ణ సేవ,స్వామికి తిరుచ్చి ఉత్స వంఅంగరంగ వైభవంగా అల య అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జనార్ధనరెడ్డిప్రత్యక్షపర్యవేక్షణలోనిర్వ హించారు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిం చారు.

సెయింట్ పీటర్,సెయింట్ జోసెఫ్ స్కూల్స్‌ని మూయొద్దు

జనసేన విద్యా దీక్ష

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: వందలాది సంవత్స రాల చరిత్ర కలిగిన సెయింట్ పీటర్, సెయింట్ జోసెఫ్ నెల్లూరు స్కూల్స్‌ని మూయ వద్దని అందులో చదు వు తున్న 900 మంది పేద విద్యార్థులు చదు వుని కాలరాయొద్దని జనసేన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక కపాడి పాలెం ఆర్సియం చర్చి ఎదురుగా శనివారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 15 రోజుల నుంచి సిటీలో పేద, బడుగు వర్గాలకు దాదాపు 100 సంవత్సరాలుగా విద్యను అందిస్తున్న ఈ స్కూళ్ళ ను మూయవద్దని పలుమార్లు మీడియా ముందు ప్రస్తావించామని, అయినా సిటీ ఎమ్మెల్యే అనీల్‌కి చీమ కుట్టినట్లు కూడా లేదనిపిస్తోందన్నారు. ఈ ప్రాంతపు ఓటర్లన్నా, వారి బిడ్డల చదువన్నా వారికి లెక్కలేదని, వారి బిడ్డలు చదువు విషయంలో ఇంత అజాగ్రత్త వహిస్తారా?' అని.. ఆయన ప్రశ్నిం చారు. ప్రభుత్వం వేసిన కమిటీలో అన్నివసతులు, ఆక్టివిటీస్ సరిగా ఉన్నాయని సర్టిఫై చేసినా ప్రభుత్వం ఈ స్కూళ్ళను ఎందుకు మూసి వేయా లను కుంటుందో తెలియడం లేద న్నారు. దగ్గర్లో గవర్నమెంట్ స్కూల్ ఏది లేదని, ఇంత మం ది చదువులు వృథా అవుతు న్నాయని ఎన్నిసార్లు అడిగినా ప్రయోజనం శూన్యం అన్నారు. మొన్న ఆర్డీవో డిఈఓ ని పిలిచి ఈ తొమ్మిది వందల మందికి మనం అడ్మిషన్లు ఇప్పించ గలమా.? లేని పక్షంలో ఒక్క సారిగా స్కూళ్లను ఎలా మూసివేస్తారు పరిశీలించండి..' అని విచారణ చేపట్టాలని కోరగా స్థానిక స్కూళ్ల యజమాన్యం మాత్రం చివరి రోజు ఇక నుంచి ఈ స్కూలు ఉండదు అని ప్రకటిస్తు న్నారన్నారు. స్థానిక వైసీపీ నాయకులేమో ఈ స్కూలు మూయొద్దంటూ ఎవరైనా నిరసన కార్యక్ర మానికివెళ్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని తల్లిదండ్రులను బెదిరిస్తున్నారన్నారు. మీ బిడ్డల చదువుల కోసమే మేము పోరాడుతున్నామని, వారి ప్రయోజనాల కోసం అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. పేదల విద్యను నిర్లక్ష్యం చేయకుండా తగు చర్యలు తీసుకొని ఈ విద్యా సంస్థలను కాపాడాలని కోరు కుంటున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో బద్దెపూడి సుధీర్, కృష్ణ కోలా విజయ లక్ష్మి, రాధమ్మ ,లక్ష్మి , కృష్ణవేణి, జాను మనీషా, అరిగెల సాయి రాం పూసలలక్ష్మి మల్లేశ్వరరావు , పసుపర్తికిషోర్ పసుపులేటి ప్రసాద్ హేమచంద్ర యాదవ్ షాజహాన్ , వినయ్ ,పవన్ చిన్నరాయుడు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలి

-వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ప్రదేశంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు మంగళ పుల్లయ్య ఉపాధి హామీ పీడీని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస వసతులు ఎక్కడా కల్పించడం లేదని తాగడానికి మంచి నీళ్లు, మజ్జిగ లాంటివి ఎక్కడా ఇవ్వడం లేదని పనిచేసే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స చేయడానికి కూడా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లాంటి ఏమీ లేవని కూలీలు ఎండ తీవ్రతను తట్టుకోవడానికి గతంలో పట్టలు ఏర్పాటు చేసే వాళ్ళని ఇప్పుడు అవి కూడా లేవన్నారు. అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టి ఈ ఎండాకాలంలో జరుగుతున్న ఉపాధి పని ప్రదేశాల్లో నీళ్లు మజ్జిగ నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. మరోవైపు గ్రామాల్లో పెత్తం దారులు కూలీల పైన ఒత్తిడి తెస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ ల పైన ఒత్తిడి తెచ్చి రాని వాళ్లకు కూడా మాస్టర్లు వేయించి అవినీతికి పాల్పడుతున్నారని ఈ అంశం పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పేదలకు సంజీవని లాంటిదని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని 200 రోజులు పని కల్పించాలని కనీసం 600 రూపాయలు ఇవ్వాలని కోరారు. మనుబోలు మండలం చెర్లో పల్లి గ్రామంలో ఉపాధి హామీకి సంబంధం లేని అటువంటి వ్యక్తి వచ్చి కూలీల పైన పెత్తనం చేస్తున్నారని ఆ గ్రామ ఉపసర్పంచి కూలీలను దుర్భాషలాడు తున్నారని కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పీడీ దృష్టికి తీసుకువచ్చి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నెల్లూరు కార్పొరేషన్ నుంచి విడిపోయి పంచాయతీగా ఉన్న పొట్టే పాలెం గ్రామంలో వెంటనే ఉపాధి పనులు ప్రారంభించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తలారి దేవదానం, చెర్లోపల్లి నాయకులు దాసరి మల్లికార్జున పాల్గొన్నారు.